

# బ్రహ్మదేవుడు తెల్లబోయాడు

ఆచంట సూర్యనారాయణమూర్తి

ఆ వేళ బిజినెస్ మీటింగు ఏడాదికోసారి కలుస్తారు మేనేజింగు కమిటీవారు టునప్రకారం బ్రహ్మదేవుడికొచ్చింది వంతు ఆసారి అధ్యక్షత వహించడానికి మిగిలిన ద్విమూర్తులూ సభ నలంకరించారు రావలసిన వారంతా వచ్చారు కూర్చోవలసిన చోట కూర్చున్నారు. మీసాలవారో వెంపు, గడ్డాలవారో వెంపు, గడ్డాలూ మీసాలూ వారింకో వెంపు, అసలు గడ్డం గాని మీసంగాని వుండనివారు మరో వెంపున అంటే స్త్రీలన్నమాట ఓ ప్రక్కనంతా వాళ్లే నిండిపోయారు పైగా వాళ్లందరూ కుర్చీలమీద కూర్చున్నారు క్రింద కూర్చున్న కొంతమంది పురుషులకిది బాగా కన్నెర్రగానే వుందిగాని యేంచేస్తారు పాపం! హాలంతా నిండిపోయింది సరస్వతి పట్టుబట్టగా ఆ యేడు ఇంద్రలోకం నుంచి ప్రత్యేకంగా పిలిపించారు అప్సరసమేళాన్ని వాళ్ల మూలాన్ని మరీ వచ్చేశారు జనం అనుకున్న వేళ కొంచెం మించిన మూలాన్ని సభని ప్రారంభించారు అధ్యక్షుడు లేచి 'కార్యక్రమము ననుసరించి ప్రార్థన' అని నుంచున్నాడు సభంతా నుంచుంది తుంబురుడు నారదుడు వేదిక దగ్గిరకెళ్లి ప్రార్థన కానిచ్చారు 'శ్రీమద్భాను సహస్రమండల'. అని తప్పుల్లతో ప్రార్థన ముగిసింది అధ్యక్షుడు అలవాటు ప్రకారం తానాసభకు అధ్యక్షత వహించడానికి కావలసినంత సమర్థత లేనివాడననిన్ని అయినాగూడా కార్యదర్శి వేదమూర్తి చేసిన బలవంతం మూలాన్ని అంగీకరించక తప్పిందికాదనిన్ని యీలాంటి ఆనవాయితీ ముక్కలు నాలుగు విసిరేసి ప్రారంభోపన్యాసాన్ని ముగించాడు. న్యాయానికి టగను ప్రకారం ఆ బాధ్యత తండే అని తెలిసి ఉండిగూడాను. తరువాత వేదమూర్తి గతసంవత్సరపు సంగతుల నన్నిటిని నివేదించాడు.

ఇక ప్రశ్నోత్తరాలు జరుగుతున్నాయి ఎవరికి తోచిన ప్రశ్న వాళ్లు అడుగుతున్నారు. త్రిమూర్తులూ యెవరికి సంబంధించినదానికి వాళ్లు జవాబు చెబుతున్నారు. ఇంతలో టాటా కంపెనీవారి గాలివిమానం వస్తోన్నట్టు చప్పుడయింది. కాసేపటికి తళుక్కుమని మెరిసిపోతూ కళ్లజోడు తగిలించుకొని టక్కు టిక్కుమంటూ ఓ భారత నారీమణి లోపలికి ప్రవేశించింది వెంటనే సెక్రటరీ వేదమూర్తి యెదురుంగా వెళ్లి గుడ్ మార్నింగు కొట్టి తీసుకొచ్చి

ముందు ఓకుర్చీ ఖాళీచేయించి కూర్చో పెట్టాడు. సభనిండా గుసగుసలు బయలుదేరాయి. ఆకొత్తగా వచ్చినావిడ అఖిలభారతమహిళామండలి వారి ప్రత్యేక ప్రతినిధిట అని అందరికి తెలిసి పోయింది.

ఆమె తన బాగ్‌లోంచి కాగితాలు తీస్తో పెడుతో హడావిడిగా ఏదో పనిచేస్తూ టైము చూచుకొని లేచి నిలబడింది. సభంతా నిశ్శబ్దంగా అయిపోయింది యేంచెబుతుందో విన్దామని. భారతనారీమణుల కుండే సహజమైన కోమల స్వరంతో మొదలెట్టిందామె కళ్లజోడోసారి యీవతలికి తీసి జేబురుమాలుతో తుడుస్తూ.

"మిస్టర్ ప్రెసిడెంట్! నేను మామహిళా మండలివారి తరఫున నొక ప్రశ్నను వేయుదును. దానికి మీరు సమాధానము నిత్తురా?"

"సెర్టన్లి"

"అది తమ సృష్టిని గూర్చి యుండును"

"అయినను సరే"

"అది మీసృష్టియందలి లోటును జూపును. అందులకు తమరు కోపింపరు గదా?"

"లోటుండిన దిద్దుకొందును. కోప మెందులకు?"

"అటులైన అడుగుదునా?"

"అవశ్యము"

"తమ సృష్టికి ముఖ్యము స్త్రీ పురుషులు. వారిద్వారా తమరు సృష్టి నభివృద్ధి గావించు కొనుచున్నారు. ఇప్పు డారెండు వ్యక్తులునూ ఒకేవ్యక్తి కష్టపడి కనుచున్నది. స్త్రీ, పురుషులను స్త్రీలనుగూడా కనుచున్నది. అందుచే నామెకు ఖాళీయుండుటకు వీలులేకున్నది. పురుషుని కట్టి బాధ లేదు తనపనిని తాను చూచుకొనుచు విచ్చలవిడిగా నాతడు తిరుగుచున్నాడు. నవమాసములు మోయుట, తరువాత పెంచుట, మరియు రెండు తెగల సంతానమును కనుట—యీభారమంతయు మాకే పెట్టిరి. మీరు పురుషులగుటచే పురుషాభిమానము గలిగియుండి యిట్లు చేసియుందురు. మీసరస్వతియైనను శ్రద్ధ వహించనందులకు విచారించుచున్నాము ఇప్పుడైనను తమరు స్త్రీలు స్త్రీలకు పుట్టునట్లు పురుషులు పురుషులకు పుట్టునట్లు మార్పుచేయవలసినది. అట్లు మీరే చేయకుండుటకు కారణమైనను దెల్పుడు?"

అని గొప్పగా కూర్చున్నది.

అచ్చటి స్త్రీప్రపంచకమంతయు 'సెభాష్' అంది. బ్రహ్మ తెల్లబోయాడు. ఆనాటికి సభ ముగిసింది